క్లుప్తంగా

ఆధ్యాత్మిక చింతనతోనే అభివృద్ధి



కొవ్వలిలో నూతన చర్చిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: ఆధ్యాత్మిక చింతన, సత్ప్రవర్తన, క్రమశిక్షణతోనే అభివృద్ధి లభిస్తుందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. బుధవారం కొవ్వలిలో కాటి ప్రశాంతి లీల నిర్మించిన నూతన చర్చిని ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో సువార్తీకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

సమాజ సేవా కార్యక్రమాలు హర్షణీయం



రోగుల విశ్రాంతి భవనాన్ని ప్రారంభించిన ఎంపీపీ, పీల్ సంస్థ ప్రతినిధులు

పెదవేగి : సమాజ సేవా కార్యక్రమాలు చేయడం హర్షణీయమని పెదవేగి ఎంపీపీ తాతా రమ్య అన్నారు. పైప్‌లైన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (పీల్) సంస్థ ఆర్థిక సాయం రూ.పది లక్షల వ్యయంతో పెదవేగి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్మించిన రోగుల విశ్రాంతి మందిరాన్ని ఫిల్ సంస్థ జనరల్ మేనేజర్ ఎస్ఏ ఖాన్, హెడ్ దివాకర్‌తో కలిసి ఎంపీపీ రమ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫిల్ సంస్థ ప్రతినిధులను ఆమె అభినందించారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ మాద వి, సీహెచ్ఓ డి.రోజ్మేరీ, సిబ్బంది పాల్గొన్నారు.

జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

గణపవరం: ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో అంటువ్యాధులు, వైరల్ జ్వరాలు ఎక్కువగా ఉన్నాయని, ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా తక్షణం వైద్యం పొందాలని గణపవరం మండలం ముప్పర్తిపాడు సర్పంచ్ కర్రి రాధాలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు పిల్లి సంతోషం అన్నారు. మంగళవారం గ్రామంలో వైద్యసిబ్బంది పారిశుద్ధ్య నిర్వహణ, దోమల నివారణ, జ్వరాల వ్యాప్తిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింటికీ వెళ్లి జ్వరాలపై సర్వే నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు శ్రీనివాస రెడ్డి, ఎంపీహెచ్ఈవో వెంకటేశ్వరావు, నోడల్ పర్సన్ నామాలరాజు, పీహెచ్ఎన్ అన్నాకుమారి పాల్గొన్నారు.

ఉప్పాకపాడులో ఘనంగా మత్స్యకార దినోత్సవం



ఉప్పాకపాడులో మత్స్యకార దినోత్సవంలో పాల్గొన్న నాయకులు

ఉంగుటూరు: ఉప్పాకపాడులో నెయ్యాలకుల సంక్షేమ సంఘం ఆధర్యంలో మంగళవారం ఘనంగా మత్సకార దినోత్సవం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు పులసారి చిన్నబాబ్బయి, సెక్రటరీ దువ్వారపు నాగరాజు, ఉపాధ్యక్షుడు వంబరిల్లి ఫణీంద్ర, ఆధ్వర్యం వహించారు. ఉపసర్పంచి షేక్ మస్తాన్‌వల్లీ, నక్కా సుధాకర్, అల్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు. మత్యకారుల సమస్యలు చర్చించారు.

ర్యాగింగ్‌తో భవిష్యత్తు నాశనం



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్సై వేముల

గణపవరం: విద్యార్థులు ర్యాగింగ్ వలలో చిక్కుకుని తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని గణపవరం ఎస్సై వేముల వెంకటేశ్వరరావు సూచించారు. మంగళవారం గణపవరం చింతలపాటి మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో యాంటీ ర్యాగింగ్ సెల్, లీగల్ సెల్, ఎన్ఎస్ఎస్ 1,2 యూనిట్ల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ప్రిన్సిపల్ పి.నిర్మలకుమారి అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు చదువుపైనే తమ దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. విద్యాసంస్థలలో విద్యార్థులంతా స్నేహ పూర్వకంగా, సోదరభావంతో మెలగాలని కోరారు. సదస్సులో ప్రిన్సిపల్ నిర్మలకుమారి, వైస్‌ప్రిన్సిపల్ మధురాజు, ఐక్యు కోఆర్డినేటర్ జీఎస్‌రావు, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కవితో కరచాలనం కార్యక్రమాన్ని నిర్వహించారు. చిత్రగ్రీవం పాత్యరచయిత అమరేంద్రను సన్మానించారు. స్వతహాగా ఇంజనీర్ అయిన అమరేంద్ర కవిగా రాణించారని, దక్షిణభారతదేశం అంతా బైక్‌పై తిరిగి అనేక సాహితీ సంబంధ విషయాలను సేకరించారని వివరించారు.

ముఖ్యమంత్రిగా జగనన్నకు మళ్లీ పట్టం కడదాం

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- బువ్వనపల్లిలో సందడిగా 'వై ఏపీ నీడ్స్ జగన్'



నిడమర్రు: బువ్వనపల్లిలో జరిగిన అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



ఉంగుటూరు: కాగుపాడులో అభివృద్ధి డిజిటల్ ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న మంగరావు

నిడమర్రు: ముఖ్యమంత్రిగా మరోసారి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి బువ్వనపల్లి ఓటర్లు పట్టం కట్టాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం బువ్వనపల్లి గ్రామ సచివాలయం–1 పరిధిలో మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ ఏ ప్రభుత్వంలోనూ అమలు చేయని సంక్షేమ పథకాలు జగన్ ప్రభుత్వం అమలవుతున్నాయన్నారు. బువ్వనపల్లి సచివాలయం–1 పరిధిలో గత నాలుగున్నరేళ్లగా రూ.23 కోట్లు ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. దీనికి సంబంధించి వివరాలతో కూడిన సంక్షేమ బోర్డును గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాట చేసారు. దీన్ని ఎమ్మెల్యే వాసుబాబు మండల కన్వీనర్ సంకు సత్యకుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. పార్టీ జెండా ఆవిష్కరణలో అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. అనంతరం మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ ఇంటింటికీ తిరిగి గ్రామ అభివృద్ధికి సంబంధించిన బ్రోచర్స్‌ను పార్టీ శ్రేణులు పంపిణీ చేసి, వివరించి రాత్రికి మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిలారి సత్యవతి రవిబాబు, ఉపసర్పంచ్ వెల్లంకి నరేష్, వైస్ ఎంపీపీ సమయం వీరరాఘవులు, పార్టీ అధ్యక్షుడు కాన్వెంట్ శ్రీను, మండల సచివాలయాల కన్వీనర్ నౌడు వెంకట అచ్యుతరామారావు, పార్టీ నాయకులు గంగారామ్, కె. నరసింహరావు, అలుమోలు అంతర్వేది, సత్తి గంగిరెడ్డి, కె.పెద్దిరాజు, సమయం సత్యనారాయణ, సంకు వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలి

ఉంగుటూరు: వైఎస్సార్ సీపీకి ప్రజలు అండగా నిలిచి, వచ్చే ఎన్నికలలో ఘన విజయం అందించాలని వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు మరడ మంగరావు అన్నారు. మంగళవారం కాగుపాడు సచివాలయ పరిధిలో సీఎం జగనే ఎందుకు రాష్ట్రానికి కావాలనే కార్యక్రమం నిర్వహించారు. సర్పంచి కడియాల సుదీప్త అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మంగరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనకు వైఎస్సార్ సీపీ పాలనకు బేరీజు వేసుకోవాలని ప్రజలను కోరారు. వైఎస్సార్ సీపీ పంచాయతీరాజ్ అధ్యక్షుడు పాఠశాలను నాడు– నేడులో రూపురేఖలు మార్చిన విషయాన్ని గ్రహించాలని కోరారు. వైఎస్సార్ సీపీ మండల సచివాలయాల కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, కాగుపాడు , దొంతవరం గ్రామ కమిటీ అధ్యక్షుడు దద్దనాలు సాంబశివరావు, అడపా పెద్దిరాజు, సచివాలయ పార్టీ కన్వీనర్ యజ్జల శివ, మహిళా నాయకురాలు వంకిన బారతి, ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఆంజనేయులు, నాయకుడు సూరిబాబు పాల్గొన్నారు. గ్రామంలో అమలు అయిన దొంతవరం, కాగుపాడులో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి పథకాలకు చెందని డిజిటల్ ఫ్లెక్సీ బోర్డును వైఎస్సార్ సీపీ నాయకులు ఆవిష్కరించారు.



భీమడోలు: భారీ ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు

రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి సీఎం జగన్ కృషి

భీమడోలు: రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి కావాలని భీమడోలు ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ అన్నారు. భీమడోలు సచివాలయం–1 వద్ద మంగళవారం నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఉత్సాహాన్ని నింపింది. తొలుత సచివాలయం వద్ద గ్రామంలో డీబీటీ, నాన్ డీబీటీల ద్వారా రూ.83కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ కావడంతో భారీ ఫ్లెక్సీని వారు ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశానికి సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ ర ంగ, ఎఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్‌లు పాల్గొని ప్రసంగించారు. అనంతరం వారంతా ఇంటింటికీ వెళ్లి గత ప్రభుత్వ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, మండల సచివాలయాల కన్వీనర్ మద్దుల రాజా, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, ప్రముఖ న్యాయవాది ఆల్తి శ్రీనివాస్, ఎంపీటీసీలు ఆల్తి గోపి, ఆజాం, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు, రామిశెట్టి శ్రీనువాసరావు, సొసైటీ డైరెక్టర్ కిలపర్తి భాస్కరరావు, మహిళలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

రైతునేస్తం పథకంలో రూ.10 లక్షల రుణం

గణపవరం: సహకార సంఘం ద్వారా రైతులకు రైతునేస్తం పథకం ద్వారా రూ.10 లక్షల వరకూ రుణం ఇస్తామని గణపవరం మండలం కాశిపాడు సొసైటీ అధ్యక్షుడు కోట సత్యనారాయణ అన్నారు. సహకార వారోత్సవాల ముగింపు సందర్భంగా 70వ అఖిలభారత సహకార వారోత్సవాల్లో భాగంగా కాశిపాడు సొసైటీలో రైతులకు సహకార రుణాల పంపిణీపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సొసైటీ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సహకారశాఖ డిప్యూటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, తాడేపల్లిగూడెం అసిస్టెంట్ రిజిస్ట్రార్ లక్ష్మీకాంతం, సొసైటీ సభ్యులు ఇందుకూరి వెంకట నర్సింహరాజు, బొల్లం సూర్యకుమారి, సొసైటీ కార్యదర్శి ఇందుకూరి వెంకటరామకృష్ణంరాజు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

భీమడోలు: కేంద్ర ప్రభుత్వం విధానాలను నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం భీమడోలు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు ఒక్క రోజు రిలే దీక్షలు చేపట్టారు. అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్లకార్డులను చేపట్టి రిలే దీక్ష శిబిరానికి భీమడోలు, ఉంగుటూరు, నిడమర్రు మండలాలు చెందిన అంగన్‌వాడీ సిబ్బంది తరలి వచ్చారు.ఈ దీక్షా శిబిరానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.లింగరాజు, ఉపాధ్యక్షుడు నారపల్లి రమణారావు సంఘీభావం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేస్తోందని అన్నారు. ప్రభుత్వాలు స్పందించకుంటే డిసెంబర్ 8న నుంచి సమ్మెకు సిద్ధమవుతామని పీవోకు నోటీసును అందించారు. ప్రాజెక్టు అధ్యక్షురాలు రాజామణి, యూనియన్ నేతలు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాల అమలు



పెదపాడు: గుడిపాడులో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ

పెదపాడు: సంక్షేమ పథకాలు కొనసాగేందుకు వైఎస్సార్ సీపీకి ప్రజలు అండగా నిలవాలని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ స్పష్టం చేసారు. పెదపాడు మండలంలోని గుడిపాడులో పల్లె పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను తెలిపే సంక్షేమ బోర్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీచైర్‌పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ కులమత వర్గ పార్టీ బేధం లేకుండా అర్హతే ప్రామాణికంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పథకాలు అందిస్తోందని గుర్తు చేసారు. చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఒక్కొక్క గ్రామంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఎంత నిధులు కేటాయించారో సచివాలయంలో ఏర్పాటు చేసిన బోర్డుల ద్వారా తెలుసుకోచ్చన్నారు. వైఎస్ జగన్‌కు మద్దతుగా ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీ అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పనప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి జిల్లారైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్ చౌదరి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు, నర్సాపురం నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, వడ్డి కార్పొరేషన్ డైరెక్టరు ఘంటసాల ప్రభాకరరావు, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, ఏలూరు డివిజన్ విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్, ఎంపీటీసీ మారుమూడి కృపామణి, నాయకులు బత్తుల ఏసురాజు గరికముక్కు యేహోసువా వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి, ప్రజలకు వారధులు సచివాలయ ఉద్యోగులు

- గ్రామ సచివాలయం ప్రారంభోత్సవం
- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి



దోసపాడు గ్రామ సచివాలయాన్ని ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

దెందులూరు: దోసపాడు గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ప్రారంభోత్సవం చేశారు. సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధులని గుర్తించి సేవలందించాలని ఎమ్మెల్యే సచివాలయ ఉద్యోగులను సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, ఎంపీటీసీలు పెద్దిశెట్టి రోహిణి, మాజీ ఎంపీటీసీ సూరిశెట్టి సుధాకర్, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా ఏసుబాబు వైఎస్సార్ సీపీ నాయకులు మారయ్య, మహేంద్ర, లక్ష్మీనారాయణ, రవి, సచివాలయ ఉద్యోగులు, గృహసారథులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేత

దెందులూరు: కొవ్వలి గ్రామానికి చెందిన చింతా అనిల్ మణికంఠ కుమార్తె అనారోగ్యంతో బాధపడుతోంది. గ్రామానికి చెందిన ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, సర్పంచ్ ఇంటేటి మధులత, సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము, వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, ఎంపీటీసీలు గోరిపర్తి వరలక్ష్మి రంగారావు ఎమ్మెల్యే దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే సీఎంఓ కార్యాలయంలో మాట్లాడి రూ.1.60 లక్షలు మంజూరు చేయించారు. బుధవారం దీనికి సంబంధించిన చెక్కును చింతా అనిల్ మణికంఠ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి అందజేశారు.

విజ్ఞాన, వికాసానికి గ్రంథాలయాలు దోహదం



భీమడోలులో విజేతలకు బహుమతులను అందిస్తున్న సీఐ బీబీ రవికుమార్, ప్రజాప్రతినిధులు

భీమడోలు: విజ్ఞాన వికాసానానికి ఆటపట్టుగా వాసికెక్కిన గ్రంథాలయాలు తర తరాలుగా విజ్ఞానాన్ని పదిలంగా చేరవేస్తున్న కేంద్రాలని పలువురు వక్తలు కొనియాడారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు భీమడోలు శాఖ గ్రంథాలయంలో గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భీమడోలు అమ్మవార్ల ఆలయాల ప్రాంగణం వద్ద ముగింపు సమావేశం, బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తుమ్మల ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సర్పంచ్ పాము సునీతా మాన్‌సింగ్, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, సీఐ బీబీ రవికుమార్, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, మండల కన్వీనర్ రావిపాటి సత్య శ్రీనివాస్, ఎంఈవో ఏవీఎస్ఎస్ భాస్కర్‌కుమార్ పాల్గొని ప్రసంగించారు. భీమడోలు సీఐ బీబీ రవికుమార్ మాట్లాడుతూ అజ్ఞానాంధకారాన్ని ఛేదించే ఆయుధం పుస్తకం అని ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించుకోవాలన్నారు. విద్యావేత్త, తెలుగు అధ్యాపకుడు డాక్టర్ జటావల్లభుల సాయిరామ్‌ను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలైన 130 చిన్నారులు, కళాశాల విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఛాంబర్ అధ్యక్షురాలు, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్, మండల మానవత చైర్మన్ గుల్లా నూకరాజు, మండల వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు, సొసైటీ డైరెక్టర్ సవలం నాని, స్కూలు కాంప్లెక్స్ చైర్మన్ హెచ్ఎం బి.శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యర్రంశెట్టి ఏడుకొండలు, కళాశాల కళాశాల ప్రిన్సిపల్స్ కె.ప్రేమ్‌కుమార్, సత్యేంద్ర, ఎం.ఉదయ్, హెచ్ఎంలు బాలిన సత్యనారాయణ, రెడ్డియ్య, ఎం.శరీన్, అధ్యాపకులు పి.బాలు, టీచర్లు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పేదల సంతోషమే లక్ష్యంగా పథకాల అమలు



కలకుర్రులో లబ్ధిదారులకు పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

ఏలూరు రూరల్: పేదల సంతోషమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు మరోసారి వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. మంగళవారం ఆయన ఏలూరు రూరల్ మండలం కలకుర్రులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడుతూ సంక్షేమ పథకాలను మెచ్చి రాష్ట్ర ప్రజలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేయనున్నారని అన్నారు. సర్పంచ్ బలే నాగప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందన్నారు. పర్యటనలో భాగంగా ఓవర్‌హెడ్ ట్యాంక్ పనులకు శంకుస్థాపన చేసారు. పలువురు మహిళలకు జగనన్న కాలనీ ఇళ్ల స్థల పట్టాలు అందజేసారు. ఉపసర్పంచ్ ముంగర బాలఏసు, ఎంపీటీసీ బలే స్వాతితో పాటు ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు, సీనియర్ నాయకులు పీవీరావు, తేరా ఆనంద్, మండల కొండలరావు, ముంగర సంజీవ్‌కుమార్, బొల్లిముంత రాముతో పాటు తహసీల్దార్ జె శ్రీనివాసరావు, పీఆర్, ట్రాన్స్‌కో ఇంజనీరింగ్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

రాజకీయాల కోసం కులాన్ని వాడకండి



పెదవేగిలో మాట్లాడుతున్న గౌడ సంఘ నేత శంకర్

పెదవేగి : రాజకీయాల కోసం కులాన్ని వాడవద్దని దెందులూరు నియోజకవర్గ గౌడ సంఘ అధ్యక్షుడు మట్టా రమాశంకర్ హితవు పలికారు. మంగళవారం రాత్రి పెదవేగిలో ఏర్పాటుచేసిన సమావేశంలో శంకర్ మాట్లాడుతూ ఈనెల 17న మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తమ గౌడ సోదరుడిపై చేసిన విషయం విదితమే. ఆ మరుసటి రోజు టీడీపీ పార్టీలో ఉన్న అశోక్‌గౌడ్ లాంటి నాయకులు వచ్చి సంప్రదింపులు చేయడంపై రమాశంకర్ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కుల సంఘ నేతలమంటూ వచ్చి చింతమనేని లాంటి దుర్మార్గుడికి భజన చెయ్యడం అమానుషమని శంకర్ అన్నారు. కులాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు మానుకోవాలని, చేతకాకపోతే ఇంటో కూర్చోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

రేపు అయోధ్య రామాలయ అక్షింతలు రాక

దెందులూరు: అయోధ్య రామాలయం నుంచి గురువారం స్వామి వారి అక్షింతలు దెందులూరు గ్రామానికి తీసుకువస్తున్నట్లు దెందులూరు శ్రీరామదండు కమిటీ సభ్యులు తెలిపారు. దెందులూరులో టీటీడీ కల్యాణ మండపంలోకి అక్షింతలు తీసుకువస్తున్న సందర్భంగా మేళతాళాలతో వైభవంగా శ్రీరామదండు కమిటీ సభ్యులు ఊరేగింపు నిర్వహిస్తారని తెలిపారు.

అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలి

పెదపాడు: అంగన్‌వాడీ వర్కర్ల తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీడీపీవో ఎం సునీల్ రాజశేఖర్‌కు వినతిపత్రం అందించారు. మంగళవారం పెదపాడు ఐసీడీఎస్ ప్రాజక్టు కార్యాలయం వద్ద సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎన్‌వీడీ ప్రసాద్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కే విజయలక్ష్మి యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి ఆలయంలో అన్నదానం

పెదపాడు: ప్రసిద్ధి చెందిన అప్పనవీడు అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం మూల్పూరి సురేంద్ర కళ్యాణి దంపతుల సహకారంతో 250 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో యార్లగడ్డ వెంకట్రావు, చలమల శెట్టి రమేష్, ఈఓ శ్రీనివాస్, ఆలయ చైర్మన్ భూషణం పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు మెండుగా ప్రజల మద్దతు

- అడవికొలనులో ఎమ్మెల్యే వాసుబాబు పర్యటన
- నిడమర్రు మండలంలో పూర్తయిన గడపగడపకు మన ప్రభుత్వం



అడవికొలనులో ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

నిడమర్రు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అన్ని వర్గాల ప్రజల మద్దతు మెండుగా ఉందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. అడవికొలను గ్రామ సచివాలయం–2లో మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9.30 గంటల వరకూ గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. నియోజకవర్గంలో చేపట్టిన ఈ కార్యక్రమం 216వ రోజుకు చేరుకుందని మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గడపగడపకు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ లబ్ధిదారులకు సంక్షేమ బ్రోచర్లను వాసుబాబు స్వయంగా అందించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆయా పథకాల నగదును నేరుగా అర్హుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. అర్హుడైన ప్రతి వ్యక్తి నాయకులు, దళారులు చుట్టూ తిరగకుండా నేరుగా గ్రామ సచివాలయం వద్దకు వెళ్లి స్వయంగా దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందే అవకాశం దేశంలో ఏపీ ప్రజలకు మాత్రమే ఉందన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్న ముఖ్యమంత్రి జగన్‌కు ప్రజలు వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే వాసుబాబు కోరారు. గడప గడపకు వెళ్లిన పుడు స్థానికులు చెప్పిన సమస్యలు తక్షణం పరిష్కరించేలా ఎమ్మెల్యే వాసుబాబు గ్రామ సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసారు.

ముగిసిన గడపగడపకు మన ప్రభుత్వం

క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు నిడమర్రు మండలంలో చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం నిడమర్రు మండలంలో నూరుశాతం పూర్తయింది. మండలంలోని 14 గ్రామ సచివాలయాల పరిధిలో 58 రోజుల పాటు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు చెప్పిన సమస్యలు పరిష్కారంతోపాటు గడపగడపకు మన ప్రభుత్వ నిధులతో రూ.2.84 కోట్లు విలువైన అభివృద్ధి పనులు 90శాతం పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే వాసుబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పాపోలు సుబ్బారావు, సచివాలయాల కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు, ఎంపీటీసీ మజ్జి శ్రీను, నిమ్మల రమేష్, మాణికాల సత్యనారాయణ, నిమ్మల బుజ్జి, నిమ్మల రాము, కొండా సంగయ్య, గుండుమోలు చిన్ని, పాపోలు సుబ్బారావు, శ్యామ్‌బాబు, ఆనంద్,తోట నందయ్య తదితరులున్నారు.